న్యూస్‌రీల్

'కంటి వెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

మందమర్రిరూరల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని చిర్రకుంటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్, జెడ్పీటీసీ వేల్పుల రవి, సర్పంచ్ ఒడ్నాల కొముర‌య్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలపై అవగాహన

మంచిర్యాలటౌన్: మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలపై శుక్రవారం జిల్లాలోని మసీదుల్లో నమాజ్ అనంతరం ముస్లింలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఆదేశాల మేరకు ప్రవేశాల కరపత్రాలను పంపిణీ చేశారు. మైనార్టీ పాఠశాలలు, కళాశాలల్లో 5 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విజిలెన్స్ అధికారి ఎండీ తాహేరుద్దీన్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

గడపగడపకూ కాంగ్రెస్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ముజాయిద్

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 7, 11 వార్డుల్లో శుక్రవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ముజాయిద్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చేసిన అభివృద్ధి ఏమీలేదని, ఆస్తులు మాత్రం సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు లక్ష్మణ్, నర్సోజీ, వెంకటస్వామి, శ్రీనివాస్, రంజిత్‌కుమార్, రజని, రాధ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఎర్రగుంటపల్లిలో ఏర్పాటు చేసిన నర్సరీని శుక్రవారం ఎంపీడీవో టి.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలకు ఉదయం, సాయంత్రం తప్పకుండా నీరు పోయాలని సూచించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో గంగాభవాని, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం

చెన్నూర్‌రూరల్: మండలంలోని పొక్కూరు, నారాయణపూర్, కిష్టంపేట, తదితర గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛ శుక్రవారం, గ్రీన్ ఫ్రైడే నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో చెత్తాచెదారం శుభ్రం చేయించారు. పారిశుధ్య పనులను చేపట్టారు. నారాయణపూర్‌లో మొక్కలు నాటారు. పొక్కూరులో మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి, సర్పంచ్ కుక్కడపు నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో గంగాభవాని, ఈజీఎస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డుల బ్రోచర్లు విడుదల

చెన్నూర్: రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని చెన్నూర్‌లోని 17వ వార్డు లక్ష్మీదేవరవాడలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అర్చన, రాంలాల్ గిల్డా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రోచర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయిని శ్యామల, సతీశ్‌రాజ్, నిర్వాహకులు సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు శివ, నవీన్, సతీశ్, శంకర్, మురళీధర్‌శర్మ, మధు, తదితరులు పాల్గొన్నారు.

'గూడెం'లో హోమాలు



హోమం నిర్వహిస్తున్న రుత్వికులు

దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. శుక్రవారం నిత్యవిధి ప్రాబోధిక ఆరగింపు, స్థాలీపాక పంచసూక్త హోమాలు ఘనంగా నిర్వహించారు.

ఆయిల్‌పాంపై రైతుల ఆసక్తి



జన్నారంలో సాగు చేసిన ఆయిల్‌పాం తోట..

- పెట్టుబడి తక్కువ, రాబడి ఎక్కువ
- పెరుగుతున్న సాగు విస్తీర్ణం

దండేపల్లి: జిల్లాలో ఎక్కువశాతం మంది రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేస్తారు. కానీ ఈ మధ్యకాలంలో వరి, పత్తి పంటలను చీడపీడలు ఆశించడంతోపాటు అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గడం జరుగుతోంది. దీంతో చాలా మంది రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఎలాంటి చీడపీడల బెడద లేకుండా మంచి లాభాలను సంపాదించి పెట్టే ఆయిల్‌పాం సాగుపై రైతులు దృష్టి మరల్చారు.

తక్కువ పెట్టుబడితో..

ఆయిల్‌పాం సాగుకు పెట్టుబడి తక్కువ. ఎందుకంటే రైతులకు అవసరమైన మొక్కలను ప్రభుత్వం రాయితీపై అందిస్తుంది. డ్రిప్ సిస్టం ద్వారా పంట పండించాల్సి ఉండటంతో డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో, బీసీలకు 90శాతం సబ్సిడీతో అందజేస్తోంది. ఆయిల్‌పాం మొక్కకు రూ.20 చెల్లిస్తే మిగతా డబ్బులను ప్రభుత్వమే భరిస్తుంది. పైగా మొక్కలు నాటేందుకు తీసే గుంతలను ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేశారు. ఆయిల్‌పాం పంట చేతికి వచ్చేందుకు మూడేళ్ల సమయం పడుతోంది. అప్పటివరకు అందులో మూడేళ్లపాటు అంతర్‌పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది. దీంతో ఆయిల్‌పాంతో పాటు, అందులో సాగుచేసే అంతరపంటలకు సైతం ఎరువుల ఖర్చును ప్రభుత్వమే అందిస్తుంది. మొక్కలు నాటిన మూడేళ్ల తర్వాతా అంటే సుమారు నాలుగేళ్లలో పంట చేతికి వస్తుంది. ఇలా 30 నుంచి 35 ఏళ్ల వరకు ఏటా ఎకరాకు 8 నుంచి 10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. దీంతో సుమారు ఏటా రూ.లక్ష వరకు ఆదాయం సమకూరుతోంది.

లాభదాయకమైన పంట..

ఆయిల్‌పాం సాగుతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయి. కొత్తరకం పంట కావడంతో కొన్నిచోట్ల రైతులు ముందుకు రావడం లేదు. అలాంటి చోట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఐదెకరాలు ఉన్న వారు మూడెకరాల్లో ఆయిల్‌పాం వేసుకుని మిగిలిన రెండెకరాల్లో తమకు నచ్చిన పంట వేసుకోవాలని చెపుతున్నాం. దీంతో సాగు విస్తీర్ణం క్రమక్రమంగా పెరుగుతోంది. జిల్లాలోని మందమర్రి మండలానికి ఆయిల్‌పాం ఫ్యాక్టరీ మంజూరైంది. రైతులు పంటసాగుకు ముందుకు రావాలి.

– ఉదయ్‌కుమార్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి

అర్హులందరికీ 'డబుల్' పంపిణీ చేయాలి

మందమర్రిరూరల్: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఆశ చూపించి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే పంపిణీ చేయకపోతే అర్హులైన పేదవారితో గృహప్రవేశం చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు రాజేశ్వరి, రవి, భరత్, నిర్మల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిలో ఆందోళన చేస్తున్న నాయకులు



మంచిర్యాలలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

పాతమంచిర్యాల: ఇళ్లులేని పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. వేదిక నాయకులు గోమాస ప్రకాశ్, దాసరి రాజేశ్వరి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రేంకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి, మండల కార్యదర్శి అభినవ్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి డి మోహన్ పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యం సాధించాలి

బెల్లంపల్లి: విద్యార్థులు పట్టుదలగా చదివి అనుకున్న లక్ష్యం సాధించాలని డీఆర్‌డీఏ పీడీ శేషాద్రి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకుని ప్రణాళిక బద్ధంగా చదివి ఉద్యోగం సాధించాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు మోహన్, ఏకాంబరం, రేష్మ, సమ్మక్క పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న శేషాద్రి

'నవీన్ మిట్టల్‌ను కొనసాగించాలి'

మంచిర్యాలఅర్బన్: ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు చేసిన నవీన్ మిట్టల్‌ను పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకూ కొనసాగించాలని కోరుతూ కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంటర్ విద్యలో తనదైన ముద్రవేసిన నవీన్‌మిట్టల్‌ను ఎఫ్ఏసీగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, జైస్వామి, సీహెచ్‌స్వామి, రాజేశ్వరి, అనిత, పద్మ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

పాతమంచిర్యాల: మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎస్ఆర్ బోస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోగర్ల గౌతమ్, కోశాధికారులుగా రత్నం పవన్, చిప్పకుర్తి వెంకటస్వామిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వేమనపల్లి: మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి, నియోజకవర్గ ప్రభారి సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్నిరంగాల్లో వేమనపల్లి మండలం వెనుకబడి ఉందన్నారు. రోడ్లు, వంతెనలు పూర్తికాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు బైస మల్లేశ్, నాయకులు బొమ్మెన హరీశ్, సంతోష్, ఏట మధుకర్, గణపురం సంతోశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పులుగం తిరుపతి

కళాతపస్వి విశ్వనాథ్‌కు నివాళి

మంచిర్యాలఅర్బన్: జిల్లా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంతో మంది దర్శకులకు ఆదర్శప్రాయుడుగా నిలిచాడని, ఆయన మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు విశ్వేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శి అంతడపుల నాగరాజ్, కార్య నిర్వాహక అధ్యక్షులు సత్యనారాయణ, రాంప్రకాశ్, ప్రచార కార్యదర్శి రాజన్నయాదవ్, గౌరవ అధ్యక్షురాలు చిదానందకుమారి, కళాకారులు జావిద్‌ఖాన్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని ధర్నా



లక్సెట్టిపేట: ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



భీమిని: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నెన్నెల: విద్యుత్ వినియోగదారులపై వేసిన ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్‌సింగ్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నాయకులు కేశవరెడ్డి, రాజులాల్‌యాదవ్, సాంబమూర్తిగౌడ్, కోట రాజలింగు, సాయి, మల్లేశ్, గడ్డం స్వామి, అజ్మీర శ్రీనివాస్, దుర్గ పాల్గొన్నారు.

భీమిని: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అదనంగా మోపిన ఏసీడీ చార్జీలను రద్దు చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు దేవయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నాయకులు రాజులాల్ యాదవ్, శ్రీనివాస్, సాయికుమార్, పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: ఇరవై నాలుగు గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి దొండ ప్రభాకర్, నాయకులు సూరు, చిన్ను, లింబారావు, నరసయ్య, మొగిలి, బాదు, చందు పాల్గొన్నారు.

క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

లక్సెట్టిపేట: పార్టీకి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్న నాయకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పింగళి రమేశ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జెడ్పీటీసీ ముత్తె సత్తయ్య ఆధ్వర్యంలో పార్టీకి వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారని, దీనిపై తీర్మానం చేసి జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖకు అందించనున్నట్లు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, వైస్ ఎంపీపీ పెయ్యాల దేవేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, రాజు రఫీక్, అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

యువతి వివాహానికి చేయూత

మంచిర్యాలటౌన్: పట్టణానికి చెందిన నిరుపేద యువతి శివాని వివాహానికి ఏకే ఫౌండేషన్ అధ్యక్షురాలు లత జెట్టి చేయూత అందించారు. శుక్రవారం పెళ్లికి పట్టుచీరతో పాటు, ఖర్చుల నిమిత్తం రూ.5వేల నగదును అందించారు.

ప్రైవేట్ లెక్చరర్లకు అండగా నిలవాలి

జన్నారం: తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రైవేట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం వారికి అండగా నిలవాలని తెలంగాణ లెక్చరర్ల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ పోకల నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో లెక్చరర్ ఫోరంకు సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ లెక్చరర్లు చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రాకేశ్, రాములు, రవి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన సీఐ

నెన్నెల: నెన్నెల పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం బెల్లంపల్లి రూరల్ సీఐ ఎస్.రాజ్‌కుమార్‌గౌడ్ తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, పాత కేసుల పురోగతి, కేసుల నమోదుపై ఎస్సై రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. దాతల సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చొరవ చూపాలని ఎస్సైకి సూచించారు.

అటెన్షన్ ప్లీజ్.. పొంచి ఉన్న ప్రమాదం



భీమారం: చెన్నూరు-మంచిర్యాల జాతీయ రహదారిలో భీమారం- జైపూర్ మధ్య మాంతమ్మవద్ద మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. రహదారిపై గతంలో జరిగిన ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. తొలగించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తొలగించాలని కోరుతున్నారు.

- అధికారి: అన్నయ్య, నేషనల్ హైవేస్ డీఈ, మంచిర్యాల, సెల్: 9014313359

రైతుల గోస పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

తాండూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకోవడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కాసిపేటలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసల కోర్చి సాగు చేసిన పత్తికి మద్దతు ధర దక్కక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పురుగుల మందులు, విత్తనాల ధరలు, కూలీల ఖర్చులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని క్వింటాల్ పత్తికిగ రిష్ట ధర రూ.12వేలు చెల్లించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, సీపీఐఎం నాయకుడు రాజారాం, రైతులు ముదాం శంకర్, ఆవుల పుల్లయ్య, వేల్పుల అంకులు, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న రైతులు, నాయకులు

మాంసం విక్రయదారులకు అవగాహన

సాక్షి ఎఫెక్ట్..

లక్సెట్టిపేట: 'మాంసం మంచిదేనా'? అనే శీర్షికన ఈ నెల 3న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన వెటర్నరీ అధికారులు శుక్రవారం మాంసం విక్రయదారులకు అవగాహన కల్పించారు. వెటర్నరీ ఇన్‌చార్జి ధనరాజ్ మాట్లాడుతూ మటన్ దుకాణాదారులు గొర్రెలు, మేకలను కోసే ముందు వెటర్నరీ అధికారులచే స్టాంపింగ్ వేసుకోవాలని, ఆరోగ్యంగా ఉన్న వాటినే కొయ్యాలని, దుకాణాల్లో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత దుకాణాదారులపై ఉందన్నారు. ప్రతి దుకాణాదారుడు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ మేనేజర్ శ్రీహరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అజీమ్, పశువైద్య సిబ్బంది యాకూబ్, తిరుపతి, ఎజాస్, అభిలాష్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వెటర్నరీ అధికారులు

'కంటి వెలుగు' లక్ష్యం పూర్తి చేయాలి

వేమనపల్లి: గ్రామాల్లో కంటి వెలుగు లక్ష్యం వందశాతం పూర్తి చేయాలని డీఎంహెచ్‌ఓ సుబ్బారాయుడు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు 1,648 మందికి కంటి పరీక్షలు చేసినట్లు సిబ్బంది తెలిపారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేశ్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ వారిష్‌ఖాన్, ఆప్తామిక్ ఆఫీసర్ చైతన్యప్రసాద్, సూపర్‌వైజర్ సరోజ, క్యాంపు కోఆర్డినేటర్ ఆర్.బాపు, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య పాల్గొన్నారు.

చెన్నూర్: చెన్నూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా టీఎన్జీవోస్ కోశాధికారి, అటవీశాఖ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు పొన్న మల్లయ్య కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ సుబ్బారాయుడు

న్యూమోకోనియోసిస్‌పై అవగాహన

నస్పూర్: గనుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వచ్చే ఊపిరితిత్తులకు సంబంధించిన న్యూమోకోనియోసిస్ వ్యాధి నిర్ధారణ, నివారణ చర్యలపై సీసీసీ సింగరేణి గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెడికల్) డాక్టర్ కౌశిక్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సులతో కార్మికులకు, ఉద్యోగులకు వ్యాధిపై అవగాహన కలుగుతుందన్నారు. వ్యాధికి గల కారాణాలు, నివారణకు చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సదస్సులో డాక్టర్ జాన్‌జార్జ్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, ఏరియా జీఎం సంజీవరెడ్డి, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, డాక్టర్లు పి.రమేశ్‌బాబు, ఉష, కిరణ్‌రాజ్‌కుమార్, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న అధికారులు

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పాతమంచిర్యాల: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగిపోవాలని, కుల నిర్మూలన కోసం అహర్నిషలు కృషి చేసిన మహనీయుల ఫొటోలతో క్యాలెండర్ ముద్రించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక సంఘం (కేవీపీఎస్)జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ప్రేంకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, ప్రదీప్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఈడీ దుర్గాప్రసాద్

గోశాల ప్రారంభం

చెన్నూర్: పట్టణంలోని శ్రీ జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో నిర్మించిన గోశాలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దంపతులు అర్చన, రాంలాల్ గిల్డా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మోహనాచార్యులు, అనీలాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.